RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844

మార్చి : 29 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 66


# ఎన్నికల కోడ్ అమలు పట్టని అధికారులు



అగ్నిన్యూస్,గిద్దలూరు

గిద్దలూరు పట్టణంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘించారు. రాచర్ల గేటు ప్రధాన రహదారిలో శిలాఫలకంపై రాజకీయ నాయకుల బొమ్మలు అలాగే కనిపిస్తున్నాయి. ఎన్నికల అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.అధికారులు ఎన్నికల నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని, కోడ్ ఉల్లంఘన జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. మార్కాపురం పట్టణంలో కూడా పలువురి ఫ్లెక్సీలను తొలగించడంలో అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తుండడం వివాదాలకు తావిస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎన్నికల కోడ్‌ను సక్రమంగా అమలుచేయాలని జనం కోరుతున్నారు.

# ఇండిపెండెంట్ అభ్యర్థిగా రైతుబిడ్డ భాగ్యలక్ష్మి



అగ్నిన్యూస్,మార్కాపురం

రైతుబిడ్డ భాగ్యలక్ష్మి రాజకీయాల్లోకి అరంగేట్రం చేయనుంది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఆమె మార్కాపురం నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్‌గా బరిలో ఉండనున్నారు. ఇటీవల కాలంలో మార్కాపురం పట్టణంలో ఫ్లెక్సీలతో ప్రశ్నార్థకంగా ఉన్న రైతుబిడ్డ రావెళ్ల భాగ్యలక్ష్మి ఎట్టకేలకు స్వతంత్ర అభ్యర్థిగా మార్కాపురం నియోజకవర్గంలో బరిలోకి దిగనుంది. ముందుగా ఆమె గురువారం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించు కున్నారు. రైతన్నల కోసమే నా రాజకీయమని, రైతే రాజు అనే నినాదంతో రైతుబిడ్డ భాగ్యలక్ష్మి ముందుకొస్తున్నారు. మంది, మార్బలం, హోట్టహాసాలు లేకుండా గడపగడపను తిరుగుతానని భాగ్యలక్ష్మి వెల్లడించారు. ప్రభుత్వ నియమాలు పాటిస్తూ ప్రచారం నిర్వహిస్తానని ఆమె తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో స్వతంత్ర అభ్యర్థిగా ప్రచారం నిర్వహించి తన సత్తా చాటుకుంటానని స్పష్టంచేశారు. మహిళలు రాజకీయాల్లో రాణించాలన్న ఆలోచన కూడా ఉందని, నియోజకవర్గంలో బడుగు,బలహీన వర్గాలతోపాటు,మహిళల ఓట్లను రాబట్టుకునేందుకు ప్రయత్నిస్తానన్నారు. అలాగే పీడితులు,బాధితుల తరపున తన ఎన్నికల ప్రచారం ఉంటుందని తెలిపారు. ప్రస్తుత రాజకీయాలలో రైతు బిడ్డ భాగ్యలక్ష్మి ఎంతవరకు బరిలో ఉంటుందనే విషయాన్ని మనం వేచి చూడాల్సిందే.

## వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా సమక్షంలో...


# టీడీపీని వీడి ఎమ్మెల్యే వైసీపీలో చేరిన 6 కుటుంబాలు




పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు

అగ్నిన్యూస్, మార్కాపురం: నియోజకవర్గ పరిధిలోని తర్లుపాడు మండలం తుమ్మల చెరువు గ్రామంలో నివాసం ఉంటున్న టీడీపీకి చెందిన 6 కుటుంబాల ముస్లిం సోదరులు మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు. గురువారం మార్కాపురం జవహర్ నగర్ లోని ఎమ్మెల్యే అన్నా నివాసంలో వారు ఎమ్మెల్యే అన్నా ను కలిసి వైఎస్సార్సీపీ లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే అన్నా వైసీపీ కండువాలు వేసి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అన్నా రాంబాబు విజయానికి కృషి చేస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో సయ్యద్ కాశీంవలి, సయ్యద్ ఖాజావలి, సయ్యద్ హుస్సేన్ ఖాన్, సయ్యద్ చిన్న కాశీంవలి, సయ్యద్ పెద్ద కాశీంవలి, షేక్ మహబూబ్ బాషాలు ఉన్నారు.






శ్రీరాముని ఫోటో ఉన్న ఫ్లెక్సీని తొలగించిన అధికారులు, వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి ఫ్లెక్సీ కానీ,, క్రిస్టియన్ల ఫ్లెక్సీకానీ తొలగించలేదు..

# ఎన్నికల కమీషన్ పైత్యపు చేష్టలు

- శ్రీరాముని బొమ్మ ఉంటే బీజేపీ అట
- జీసస్ బొమ్మ ఉంటే వైకాపా కాదా ?
- ఎమ్మెల్యే అభ్యర్థి ఫోటో ఉన్నా పట్టించుకోకపోవడంలో ఆంతర్యమేంటో
- మంత్రి తమ్ముడి ఫోటో తొలగించే ధైర్యం లేదా అంటున్న జనం
- అధికారులు పక్షపాత ధోరణిపై వ్యక్తం అవుతున్న నిరసనలు

అగ్నిన్యూస్,మార్కాపురం : మార్కాపురం పురపాలకశాఖ ఉద్యోగులు, ఎన్నికల కమీషన్ ముసుగులో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండడం వివాదాస్పదంగా మారుతోంది. రాజకీయ నాయకుల ప్రకటలు ఉండే ఫ్లెక్సీలు తొలగించే పనిలో వారి ఇష్టారీతి వ్యవహారం పట్టణంలో వివాదాస్పదమైంది. ఎన్నికల కోడ్ ఉందని, పలు ఫ్లెక్సీలను మునిసిపల్ ఉద్యోగులు గురువారం తొలగించే పని ప్రారంభించారు. ఈ క్రమంలో ఆర్అండ్‌బి బంగ్లా వద్ద ఉన్న అయోధ్యరామమందిర ఫ్లెక్సీని తొలగించారు. అదెందుకు తొలగిస్తున్నారంటే, శ్రీరాముడు, అయోధ్య బీజేపీ కదా అంటూ ఆ ఫ్లెక్సీని తొలగించారు. ఇంతవరకు బాగానే ఉన్నా, జార్జి ఫార్మసి కాలేజి వద్ద ఉన్న క్రైస్తవ మతానికి చెందిన ఫ్లెక్సీని మాత్రం తొలగించలేదు.. ఆ ఫ్లెక్సీ వైకాపాకు అనుకూలం కదా ఎందుకు తొలగించరంటే, అధికారుల వద్ద సమాధానం లేదు. అంతే కాదు, మంత్రి సోదరుడు, కర్నూలు జిల్లా కొడుమూరు వైకాపా అభ్యర్థి డా.సతీష్ ఫోటోతో ఉన్న జార్జి కాలేజి ఫ్లెక్సీని కూడా తొలగించలేదు. ప్రత్యక్షంగా ఎన్నికల్లో పాల్గొంటున్న సతీష్ ఫోటో ఉన్న ఫ్లెక్సీ ఫోటో తీయకుండా, ఒక జర్నలిస్టు ఫోటోతో ఉన్న అయోధ్యరామమందిర ఫ్లెక్సీని తొలగించడం పట్ల హిందు సంఘాలు మండిపడుతున్నాయి. ఎలక్షన్ కమీషన్ నిస్పక్షపాతంగా వ్యవహరించాల్సింది పోయి, వారు కూడా మతం, మైనార్టీ అంటూ నాటకాలు ఆడుతుండడం పట్ల ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల ఫోటోలు ఉన్న ఫ్లెక్సీలను కూడా తొలగించలేకపోవడం పట్ల జనం విమర్శలు గుప్పిస్తున్నారు. మరి అధికారులు ఏమి సమాధానం ఇస్తారో వేచి చూడాల్సిందే...

## నూర్ బాషా మండల అధ్యక్షులుగా చిన్న కాసిం




అగ్ని న్యూస్, మార్కాపురం: నూర్ భాషా దూదేకుల బీసీ ముస్లిం మార్కాపురం మండల అధ్యక్షులుగా చిన్న కాసిం ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు నూర్ భాషా దూదేకుల బీసీ ముస్లిం సంఘం తరపున నియామక పత్రం అందజేయడంతో పాటు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మస్తాన్ తదితర నాయకులు పాల్గొన్నారు. కాశీం మాట్లాడుతూ దూదేకుల సామాజిక వర్గానికి చెందిన వారి సంక్షేమం కోసం, ఐక్యతకోసం కృషిచేస్తానని అన్నారు.

## కాటంరాజు తిరునాళ్ళ ఏర్పాట్లపై సమావేశం




అగ్ని న్యూస్, మార్కాపురం: ఏప్రిల్ 8న జరగనున్న కాటం రాజు గంగ భవాని తిరుణాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని వసతులని కల్పించాలని నిర్వాహకులు స్పెషల్ కలెక్టర్ ను కోరారు. వెంటనే స్పందించిన ప్రత్యేక కలెక్టర్ రాహుల్ మీనా పెద్దారవీడు, అర్ధవీడు, యం ఆర్ ఓ, యం డి ఓ, ఆర్ టి సి డి యం, డి ఎస్ పి, వైపాలెం సి ఐ ల, పెద్దారవీడు ఎస్ ఐ, ఆర్ అండ్ బి ,హెల్త్ డిపార్ట్మెంట్ ,ఎక్సైజ్, ఫైర్ స్టేషన్, ఆర్ డబ్ల్యు ఎస్,ఫారెస్ట్ అధికారులను సమాయేసపరిచి తిరుణాల కు వచ్చే భక్తులకు ఎటువంటి కొరతలు లేకుండా చూదాలని అధికారులకు వారి సూచనలు సలహాలు తీసుకొని ఎటువంటి కొరతలు లేకుండా అధికారులను సూచించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పల్లెబోయిన వెంకట రాజు, స్పెషల్ కలెక్టర్ రాహుల్ మీనా ను పై అధికారులు అందరిని తిరుణాల సందర్భంగా కుటుంబ సమేతంగా వచ్చి దర్శించు కోవాలని కోరారు.

## నేడు వైసిపి నియోజకవర్గ సమావేశం




అగ్ని న్యూస్,గిద్దలూరు: స్థానిక నరవ రోడ్ లో గల సీతారామ కల్యాణ మండపంలో నేడు నిర్వహించనున్న నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ వైఎస్ఆర్సిపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారు. ఈ సమావేశానికి గిద్దలూరు నియోజకవర్గ పరిధిలోని జడ్పీటీసీలు , ఎంపీపీలు, వైస్ ఎంపీపీ లు, మున్సిపల్ చైర్మన్ ,కో – ఆప్షన్ సభ్యులు, మార్కెట్ యార్డ్ చైర్మన్, ఏ ఏం సి వైస్ చైర్మన్లు ,ఏ ఏం సి డైరెక్టర్ లు,పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు,రాష్ట్ర,జిల్లా కమిటీ సభ్యులు,మండల పార్టీ కన్వినర్ లు,కమిటీ సభ్యులు,పార్టీ అనుబంధ విభాగాల సభ్యులు,జే సి ఎస్ ఇంచార్జి లు, సచివాలయ కన్వినర్ లు,సోషల్ మీడియా సభ్యులు,గృహ సారదులు,వైసీపీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వారు తెలిపారు.

## వెలుగొండ తిరుణాళ్ళ బందోబస్తుపై సమీక్ష



అగ్నిన్యూస్, కొనకలమిట్ల : మండలంలోని గార్లదిన్నె గ్రామం సమీపంలోని వెలుగొండ కొండల్లో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బందోబస్తు చర్యలను అధికారులు సమీక్ష నిర్వహించారు. గురువారం పొదిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున్, మండల ఎస్ఐ మాధవరావు, దేవస్థాన కమిటీ సభ్యులతో కలిసి జరగబోవు తిరుణాల సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఎలక్షన్ కోడ్ దృష్టిలో పెట్టుకొని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు సూచనలు సలహాలు ఇచ్చారు. అలాగే ట్రాఫిక్ సమస్య కూడా లేకుండా చూసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని,భక్తులు సహకరించాలన్నారు.

# పక్కాగా ‘ఆపరేషన్ ఆకర్ష్’...!

### త్వరలోనే మరిన్ని చేరికలు..



అగ్నిన్యూస్, పెద్దారవీడు : ఎర్రగొండపాలెం నియోజకవర్గములో తాటిపర్తి చంద్రశేఖర్ దూకుడు పెంచరా... ఓవైపు ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతూనే... ఆపరేషన్ ఆకర్ష్ పై దృష్టి పెడుతున్నారా... టిడిపి లోనీ కీలక నేతలను తమవైపు తిప్పుకునే పనిలో వైసిపి పార్టీ పడింది. ఎర్రగొండపాలెం వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో త్వరలో చాలా మంది టిడిపి నేతలు వైసిపి కండువా కప్పుకుంటారని తెలుస్తోంది. సర్వేలన్ని మరల వైసిపి ఆధ్వర్యంలో భారీ విజయాన్ని అందుకోనున్నాయి అని తేల్చి చెప్పడంతో... ఈసారి ఆంధ్ర ప్రదేశ్ లో ఎలాగు అధికారంలోకి వైసిపి వస్తుందనే నేపథ్యంలో ఇతర పార్టీలకు చెందిన కీలక నేతలు వైసిపి పార్టీలోకి వెళ్లేందుకు సిద్ధమైనట్టు సమాచారం... ఇందుకు సంబంధించి ఓ జాబితా కూడా చక్కర్లు కొడుతోంది. ఇందులో భాగంగా పెద్దారవీడు మండలం లో టీడీపీకి బిగ్ షాక్ తగిలింది.. మండలంలో నియోజకవర్గ టీడీపీ నాయకులు చిలక ఇజ్రాయెల్ ఆధ్వర్యంలో టీడీపీ నుండి వైసీపిలోకి చేరిన 35 కుటుంబాలను వైసిపి పార్టీ కండువా కప్పి వైసీపీలోకి యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్ది తాటిపర్తి చంద్రశేఖర్ ఆహ్వానించారు. కొత్త చేరికలతో నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచినట్లు కనిపిస్తోంది. గురువారం జరిగిన కార్యక్రమంలో పెద్దారవీడు జడ్పీటిసి ఏరువ చలమారెడ్డి, మండల పార్టీ కన్వీనర్ పోరెడ్డి కృష్ణారెడ్డి, నాయకులు తోకల ఆవులయ్య యాదవ్, వెంకటరెడ్డి, రమేష్,పల్లెల ఈశ్వరరెడ్డి, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



## మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే



వైకాపా జిల్లా అధ్యక్షులు జంకె

మాట్లాడుతున్న జంకె వెంకటరెడ్డి

అగ్నిన్యూస్, మార్కాపురం : రాష్ట్రంలో మళ్లీ వచ్చేది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమేనని ఏపీఐఐసీ చైర్మన్, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చింతకుంట్ల గ్రామ పంచాయతీలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దేశంలో మరే ఇతర రాష్ట్రాలలో లేనివిధంగా ఆంధ్రప్రదేశ్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఆమలు జరుగుతున్నాయని అన్నారు. డ్వాక్రా మహిళకు రుణమాఫీ చేస్తామని చెప్పి చంద్రబాబు మోసం చేశారని, రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల మందికి సొంత ఇంటి కలలు నిజం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. విద్య, వైద్య రంగాలలో అనూహ్యమైన మార్పులు తీసుకొచ్చి పేదవారికి మేలు చేశారన్నారు. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రములో 16 మెడికల్ కళాశాలలు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం చేశామన్నారు. గతంలో ప్రభుత్వాలు ఇలాంటి ఆలోచన చేయలేకపోయారని అన్నారు. రాష్ట్రంలో నాలుగు పోర్టులు, పది ఫిషింగ్ హార్బర్లు నిర్మాణం జరుగుతున్నాయన్నారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్ళీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమే అధికారంలోకి రావాలన్నారు. రేపు జరగబోయే ఎలక్షన్స్ లో మార్కాపురం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ అన్నా రాంబాబు గారిని, పార్లమెంట్ అభ్యర్థి శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎంపీపీ బండి లక్ష్మీదేవి కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ మాలకొండయ్య, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య,వైఎస్ఆర్సిపి నాయకులు మందంటి శివారెడ్డి, పంబి వెంకటరెడ్డి, గౌస్,తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చెయ్యరా

## అవస్థలు పడుతున్న ప్రజలు ... మహిళలకు తప్పని ఇబ్బందులు



అగ్ని న్యూస్,తర్లుపాడు: మండలం కేంద్రం లో పబ్లిక్ టాయిలెట్స్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రానికి ప్రతిరోజు వివిధ గ్రామాల నుండి ప్రజలు వస్తారని, వారికి కనీస సౌకర్యాలైన మూత్రశాలలు, టాయిలెట్లు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎక్కడ పడితే అక్కడే మూత్ర విసర్జన చేస్తూ అపరిశుభ్రతకు పాల్పడుతున్నారు. మరుగుదొడ్లు ఎక్కడ కాన రాకపోవడంతో సామాన్య ప్రజలు తమ అవసరాలను బస్ స్టాప్ లు, పొట్టిశ్రీరాములు పార్క్, బ్రాహ్మంగారి గుడి ఎదురు, ఎస్ సి హాస్టల్ ఎదురు ఫుట్ పాతుల మీద మూత్రవిసర్జన చేస్తూ కంపుమయం చేస్తున్నారు. స్వచ్ఛ భారత్ అనే నినాదం పేరుకే తప్ప తర్లుపాడులో స్వచ్ఛత కనిపించడం లేదు. ఇకనైన పంచాయితీ సిబ్బంది సంబంధిత అధికారులు చొరవ చూపించి పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# సైకిల్ ఎక్కి జోష్ పెంచుతున్న వైసీపీ నేతలు

## హసానాబాద్ లో మాజీ డీలర్, 35 వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరిక




అగ్ని న్యూస్, దోర్నాల: మండలంలోని హసానాబాద్ గ్రామంలో వైసిపి నాయకులు, మాజీ డీలర్ బూస్సా నాగి రెడ్డి, ఒంటెరు చిన్న రోశయ్య, బరిగెల అవులయ్య లతో పాటు 35 వైసిపి కుటుంబాలు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు, టీడీపీ నాయకులు కందుల రామిరెడ్డి సమక్షంలో టీడీపీ లో చేరారు.వారికి ఎరిక్షన్ బాబు, రామిరెడ్డి లు పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఎరిక్షన్ బాబుపై ఉన్న నమ్మకంతో తమ గ్రామ అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని అందుకే తాము టీడీపీలో చేరినట్లు వారు తెలిపారు. టీడీపీలో తగిన గౌరవం గుర్తింపు కల్పిస్తామని ఎరిక్షన్ బాబు తెలిపారు.

# పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ కు ఘన సత్కారం





అగ్ని న్యూస్, మార్కాపురం: పట్టణంలో ప్రధాన తపాలా కార్యాలయంలో పోస్టల్ సూపరింటెండెంట్ కే శ్రీనివాస్ సాధారణ బదిలీ పై విజయనగరం వెళ్తున్న సందర్భంగా స్థానిక ప్రెస్ క్లబ్ లో గురువారం సన్మాన సభ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిబ్బంది కే శ్రీనివాస్ కు పూలమాలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మార్కాపురం శాఖలో వారు అందించిన సేవలు మరువ లేనివని పోస్టల్ సిబ్బంది కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి మధుసూదన్, ఐపి అలీ, ఐపీ శ్రీనివాస్, పోస్టుమాస్టర్ రాజేంద్రప్రసాద్, అర్షద్ ఖాన్ పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.


# పేదల సంక్షేమ ప్రభుత్వాన్ని కొనసాగిద్దాం

**కొనకనమిట్ల మండలంలో జోరుగా సాగుతున్న అన్నా ఎన్నికల ప్రచారం**

**ప్రతి గ్రామంలోని సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే అన్నా**

**ఎమ్మెల్యే అన్నా ను ఘనంగా సన్మానించి ఆహ్వానించిన వైసీపీ నాయకులు**






అగ్ని న్యూస్, కొనకనమిట్ల: పేదల ప్రగతికి చిత్తశుద్ధితో పనిచేస్తున్న ఏకైక రాష్ట్రం మనదేనని మార్కాపురం నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి, ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని రానున్న రోజుల్లో మనమందరం అండగా ఉండి కొనసాగించుకుందామని ఆయన అన్నారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని కొనకనమిట్ల మండలంలోని గనివానిపాడు, వాగుమడుగు, బోడపాడు ఎస్సీ పాలెం, రేగడపల్లి, అంబాపురం, బురదపాలెం, చింతకుంట గ్రామాల్లో ఎమ్మెల్యే అన్నా రాంబాబు ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే అన్నా ఆయా గ్రామాల్లోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేస్తున్న మీ అన్నా రాంబాబును, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు. కావున ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్సీపీ అభ్యర్థులను గెలిపించి జగనన్న ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. పేదవారు కూడా ఆర్థికంగా, రాజకీయం గా అభివృద్ధి చెందాలన్నదే సీఎం జగనన్న లక్ష్యమన్నారు. ముఖ్యంగా మహిళల ఆర్థిక స్వావలంభనకు విప్లవాత్మకమైన పథకాలను ప్రవేశపెట్టారన్నారు. మహిళల రక్షణకు దిశ చట్టంతో భరోసా కల్పించారని చెప్పారు. రాష్ట్రంలో సంక్షేమ ప్రభుత్వం కావాలంటే రానున్న ఎన్నికల్లో జగనన్నను మరోసారి సీఎంను చేసుకుందామని తెలిపారు. సీఎం జగనన్న తన ప్రజాసంకల్ప పాదయాత్రలో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తున్నారని ప్రశంసించారు. ఇప్పటివరకు దాదాపు 99 శాతం హామీలను నెరవేర్చిన ఘనత ఆయనదేనన్నారు. ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మంచిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా లేనిపోని ఆరోపణలు చేస్తూ జగన్ సర్కారుపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని ఎమ్మెల్యే అన్నా విమర్శించారు. గ్రామాల్లోని సచివాలయాల ద్వారా ప్రజలకు ప్రతి సమస్య పరిష్కారం అవుతుండడంతో గ్రామస్తులు సంతోషంగా ఉన్నారన్నారు. గతంలో టీడీపీ హయాంలో ఏఒక్క పథకంలో చూసినా అవినీతి ఉండేదని, ఇప్పుడు అమలు చేస్తున్న పథకాల్లో ఏ ఒక్క దాంట్లో కూడా ఇంత వరకు అవినీతి జరిగిన దాఖలాలు లేవన్నారు. ఇదే ప్రభుత్వ పారదర్శక పాలనకు నిదర్శనమన్నారు. ముందుగా ఆయా గ్రామాల్లోని పలువురు వైసీపీ నాయకులు, పలువురు వైసీపీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, ఎమ్మెల్యే అన్నాను ఘనంగా సన్మానించి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమం లో పలువురు వైసీపీ ముఖ్య నాయకులు,వైసీపీ ప్రజా ప్రతినిధులు,వైసీపీ కుటుంబ సభ్యులు,కొనకనమిట్ల మండల నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ హుండీ లెక్కింపు

అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానం నందు గురువారం ఆలయ కార్యనిర్వాహణాధికారి గొలమారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలోని ఉభయ ఆలయాల్లో ఉన్న హుండీల లెక్కింపులో భాగంగా 5,05,253 రూపాయలు, కాగా ఈ మొత్తము కూడా 2 నెలల కాలంలో హుండీ ఆదాయంగా వచ్చిందని తెలిపారు.ఈ హుండీ లెక్కింపు దేవాదాయ ఇన్స్పెక్టర్ బి నాగమల్లేశ్వర రాజు, పర్యవేక్షణలో నిర్వహించారు. లెక్కింపు కార్యక్రమం లో, ధర్మకర్తలు, రాజ్యలక్ష్మి మహిళా భక్త బృందం మహిళలు పాల్గొన్నారు.















## కృష్ణంశెట్టి పల్లె నాయకులతో కెపి ఆత్మీయ సమావేశం

అగ్నిన్యూస్, గిద్దలూరు: మండలం కృష్ణంశెట్టి పల్లెలో జరిగిన ముఖ్య నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి గిద్దలూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త, ఎమ్మెల్యే కెపి నాగార్జున రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల పరిషత్ అధ్యక్షులు కడప లక్ష్మీ వంశీధర్ రెడ్డి, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ రఫీ, సర్పంచ్ ఎలిజిబెత్ , ఎంపిటిసి 1 నరాల వెంకటసుబ్బమ్మ,ఎంపీటీసీ 2 ఇట్లా జ్యోతి , మెప్మా అధ్యక్షులు వెంకటేశ్వర్లు , మండల కన్వీనర్ పులి రామకృష్ణారెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ఓబుల్ రావు,ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా గెలుపుకోసం ప్రతి నాయకుడు,కార్యకర్త కృషిచేయాలని కోరారు.



Printed, Published and owned by K.V.Ramanarao APTEL 0548\01\1997 SV Printers Markapur. (K.Rama Krishna . 9441533080|8309890844)